విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 70 సోమవారం, అక్టోబర్ 7, 2024 ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

**నదిలో మురికిని పూర్తిగా ప్రక్షాళన చేసి అద్భుతంగా మారుస్తాం: సీఎం రేవంత్**

**గోదావరి, సరస్వతి, కృష్ణా.. అన్నట్టుగా మూసీ పేరునూ పిల్లలకు పెట్టుకుంటారు**

**ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఆగదు**

**నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం**

**నాటి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేస్తే తాము ఉద్యోగాలిస్తున్నామని వ్యాఖ్య**

**తొమ్మిదవ తేదీన టీచర్ నియామక పత్రాలు అందిస్తామని వెల్లడి**

హైదరాబాద్: ఎవరు అడ్డొచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ పథకం ఆగదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మూసీ పరీవాహకం పరిధిలో ఉన్న పది వేల కుటుంబాలకు మురికి జీవితం కాకుండా మంచి జీవితం అందించటం కూడా ఈ ప్రాజెక్టులో భాగమని పేర్కొన్నారు. "మన ఇళ్లలో ఆడబిడ్డలకు గోదావరి, సరస్వతి, నర్మద, కృష్ణా.. ఇలా నదుల పేర్లు పెట్టుకుంటాం. మరి మూసీ కూడా నది పేరే కదా. ఆ పేరు ఎందుకు పెట్టుకోవటం లేదు. మూసీ అనగానే మురికి కూపమన్న భావన రావడమే దీనికి కారణం. అందుకే ఆ మురికిని ప్రక్షాళన చేసి.. నదిని అద్భుతంగా మార్చుతాం. పిల్లలకు మూసీ అన్న పేరు పెట్టుకునేలా చేస్తాం" అని రేవంత్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో గతంలోనే నోటిఫికేషన్లు జారీ అయిన ఉద్యోగాలకు సంబంధించి ఎంపికైన 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సీఎం రేవంత్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..



"గతంలో ఎన్నో ప్రాజెక్టులకు భూసేకరణ జరిపినప్పుడు లేని ఇబ్బంది మూసీ విషయంలో ఎందుకు? ఆ కుటుంబాలు జీవితాంతం మురికిలోనే ఉండాలా? వారిని బాగు చేసే బాధ్యత ప్రభుత్వంతీసుకుంటుంది. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందించటంతోపాటు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మూసీ పరిధిలో 10వేల కుటుంబాలు ఉన్నాయని 33 బృందాలు ఆరునెలల పాటు సర్వే చేసి తేల్చాయి. బఫర్ జోన్‌లో ఉన్న వారిని ఎలా ఆదుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రాజెక్టును అడ్డుకోవడం కాదు.. కావాలంటే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి. కాళేశ్వరం కోసం లక్ష కోట్లు తగలబెట్టిన వారికి ఇది తెలియదా? ఇటీవల బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీఆర్ఎస్ నేతల తరహాలోనే

(మిగతా 2వ పేజీలో)



## 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి

**::: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి..**

**దేశానికే రోల్‌మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్నాం**

**డిప్యూటీ కలెక్టర్లతో ముఖాముఖిలో రెవెన్యూ మంత్రి పొంగులేటి**

హైదరాబాద్: 'ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తే ప్రజలకు మేలు జరగడమే కాదు.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి. గతానికి, ప్రస్తుతానికి తేడా కనపడాలి'అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖా ముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల నుంచి విముక్తి కలిగించేలా దేశానికే రోల్‌మోడల్‌గా ఉండే కొత్త రెవెన్యూ చట్టాన్ని

(మిగతా 2వ పేజీలో)



## రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

**మోసపూరిత వైఖరిని అంతటా ప్రచారం చేస్తున్నారు**

**రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ**

**50 శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు**

**30 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు**

హైదరాబాద్: రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతోపాటు మొత్తం దేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పంట రుణాలను విజయవంతంగా మాఫీ చేసినట్టు మోసపూరిత వైఖరిని దేశవ్యాప్తంగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఎండగడుతూ హరీశ్‌రావు ఆదివారం

(మిగతా 2వ పేజీలో)

## ఉద్యోగ భద్రత కల్పించండి

**డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల విజ్ఞప్తి**



అమరావతి, అక్టోబరు 6 : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబొరేటరీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. రాజకీయ ఒత్తిళతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, 3నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని మొర పెట్టుకున్నారు. వారు డిప్యూటీ సీఎంను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పిర్యాదు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగుల సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ వేతనాలు విడుదలయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామని పవన్ హామీ ఇచ్చారు. కాగా, కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గత పదేళ్లుగా హెల్పర్‌గా పనిచేస్తున్న తనను మూడు నెలల కిందట విధుల నుంచి తొలగించారని బి.సుజన కుమారి అనే దివ్యాంగురాలు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తనకు పుట్టుకతోనే ఒక కిడ్నీ లేదని, బరువులు ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కోరారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడతానని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ వెంట జనసేన ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.శివశ్రీనివాస్ ఉన్నారు.



## నేడు ప్రధానితో సీఎం భేటీ

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కూడా**

**రేపు అమిత్‌షా, నిర్మల, గడ్కరీతో..**

**రైల్వే జోన్, విశాఖ ఉక్కు,**

**వరద సాయంపై చర్చ**

**రాజధాని, పోలవరానికి నిధులపైనా..**

అమరావతి, అక్టోబరు 6 : ముఖ్యమంత్రి చంద్రబాబు సోమ, మంగళవారాల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్‌ప్లాంటు, వరద సాయం తదితర అంశాలే ప్రధాన ఎజెండాగా ప్రధాని మోదీని, పలువురు కేంద్ర మంత్రులను కలుస్తారు. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు

(మిగతా 2వ పేజీలో)

## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

**చెన్నై ఎయిర్ షోలో అపశ్రుతి.. ఐదుగురి దుర్మరణం**

**100 మంది ఆస్పత్రి పాలు.. ఎండ వేడి, ఉక్కపోతతో సొమ్మసిల్లిన వైనం**

**ఆదివారం కావడంతో ఉదయం నుంచే ప్రదర్శనకు పోటెత్తిన జనం**

**15 లక్షల మందికి పైగా రావడంతో జనసంద్రంగా మారిన తీరం**



చెన్నై, అక్టోబరు6 : అసలే ఆదివారం..పైగా బీచ్‌లో మెగా ఎయిర్‌షో..! ఇంకేముంది ఉదయం 8గంటల నుంచే చెన్నై మెరీనా బీచ్‌కు జనం పోటెత్తారు. చెన్నైతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారూ లక్షలాదిగా తరలిరావడంతో బీచ్‌కు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. చూస్తుండగానే ఇసుకేసినా రాలనంతగా సుమారు 15లక్షల మంది పోగయ్యారు..! మరోవైపు విపరీతమైన ఎండ.. భరించలేని ఉక్కపోత.. సరిగా ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి..! ఈ పరిస్థితుల్లో ఎయిర్‌షో ప్రారంభమైన కొద్దిసేపటికే చూస్తుండగానే సుమారు 230 వరకూ సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వైద్య సిబ్బంది కొందరికి అక్కడే చికిత్స అందించారు. సుమారు వంద మందిని మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌ల్లో ఓమందూరార్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వంద మంది వరకూ చికిత్స పొందుతున్నారు. ఎయిర్‌షో మధ్యాహ్నమే

(మిగతా 2వ పేజీలో)

# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి



త్వరలో తీసుకొస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొనేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. వ్యవస్థలో ఒకరిద్దరి తప్పుల కారణంగా అందరికీ చెడ్డపేరు వస్తోందని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తగా పనిచేయాలని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు వేసే ప్రతి అడుగు రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలన్నారు. రెవెన్యూ సేవల్లో అంతరాయాన్ని నివారించేలా నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టామని.. ఈ క్రమంలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని రూపొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుందని వివరించారు. కొత్త చట్టం వచ్చేలోగానే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామన్నారు.

**3 నెలలకోసారి లీగల్ సమావేశాలు..**

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం రాజీపడవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. భూముల పరిరక్షణ కోసం మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో లీగల్ టీంలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. రెవెన్యూ మంత్రిగా ఎవరున్నా భూముల రికార్డులను టాంపరింగ్ చేసేందుకు వీల్లేకుండా రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపడతామని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోయినా పట్టించుకోని గత ప్రభుత్వం.. అప్పు చేసి మరీ ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టిందని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌లు ఉన్నా కొత్తవి నిర్మించిందని.. తానైతే అలాంటి పనులు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు.

**అందరికీ శిక్షణ తప్పనిసరి..**

రెవెన్యూ శాఖలో ఉద్యోగంలో చేరిన వారితోపాటు సర్వీసులో ఉన్న వారికి కూడా శిక్షణ తప్పనిసరి చేస్తామని.. ఇందుకోసం రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్ట్ నిర్ధారణకు కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి జాబ్ చార్ట్ రూపొందిస్తామన్నారు.

**ఆర్థికేతర అంశాలకు తక్షణమే పరిష్కారం**

రెవెన్యూ ఉద్యోగుల సమస్యల్లో ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. 33 జిల్లాల్లో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల కేడర్ స్ట్రెంగ్త్ పెంచుతామని, 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు పంపడంపై దసరాలోపే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కరరావు, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డలకు మూసీ పేరు పెట్టుకునేలా చేస్తాం!: సీఎం రేవంత్

మూసీ ప్రాజెక్టుపై మాట్లాడుతున్నారు. ఆయన అంగీ మార్చినా బీఆర్ఎస్ వాసనను వదిలించుకున్నట్టు లేదు. సబర్మతి తరహాలో మూసీని అభివృద్ధి చేద్దాం. కేంద్రం నుంచి ఓ 20 వేల కోట్లు వచ్చేలా బీజేపీ ఎంపీలు చేయలేరా? పరామర్శల పేరుతో మూసీ పరీవాహక ప్రాంతాలకు వచ్చే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను ఓ వారంపాటు అక్కడే ఉంచితే ఆ ప్రాంత జనం కష్టాలేమిటో తెలిసి వస్తాయి.

**గతంలో నోటిఫికేషన్లు ఇచ్చి చేతులెత్తేశారు..**

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చిన నాటి ప్రభుత్వ పెద్దలు.. నియామకాలను పట్టించుకోలేదు. వీటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను పరిష్కరించటం తమ బాధ్యతగా భావించకపోవటం వల్ల ఏళ్ల తరబడి నియామకాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. యువతకు ఉద్యోగాలు రావాలంటే నాటి సీఎం, మంత్రుల కుర్చీల్లో కూర్చున్న వారి ఉద్యోగాలు ఊడాలని విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ కార్యక్రమంలో చెప్పాను. దాన్ని మీరు చేసి చూపించారు. మా కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం చూస్తూ.. మేం సీఎంగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశాం. ప్రభుత్వం ఏర్పడ్డ 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలు కల్పిస్తూ.. నిరుద్యోగ యువత తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసేలా నియామక పత్రాలను అందించాం. ఇప్పుడు దసరా ముందు 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించటం ద్వారా వారి కుటుంబాలు మరింత ఆనందంగా పండుగ నిర్వహించుకునేలా చేశాం. మరో 11,063 మందికి ఈ నెల 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించబోతున్నాం.

**ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారు?**

భాక్రానంగల్ డ్యామ్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం వరకు దశాబ్దాలుగా నిలబడి ఉండేలా కట్టిన నాటి ఇంజినీర్లను, హైదరాబాద్ వెలుపల జంట జలాశయాలకు ప్లాన్ చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యలను ఆదర్శంగా తీసుకుంటారా? లేక కట్టిన కొన్నేళ్లకే కూలిపోయిన కాళేశ్వరాన్ని నిర్మించిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఉద్యోగులు, ఇంజనీర్లు నిర్ణయించుకోవాలి. కొత్తగా విధుల్లోకి చేరుతున్న ఇంజనీర్ల చేతుల మీదుగా రీజనల్ రింగురోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతున్నాయి. చెక్‌డ్యామ్‌లు మొదలు కాళేశ్వరం వరకు గత పదేళ్లలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాల నాణ్యత డొల్లతనాన్ని చూపిస్తాం రండి.. నాటి మంత్రులకు ఇదే నా సవాల్.



**దసరా ముందు సంతోషం నింపాం: మంత్రి కోమటిరెడ్డి**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి మహనీయ ఇంజనీర్లు పనిచేసిన ఈ నేలమీద ఇప్పుడు కొందరు ఇంజనీర్లు విచారణకు హాజరుకావాల్సిన పరిస్థితి రావటం బాధగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. "అధికారులు అందించిన ప్లాన్లను పక్కనపెట్టి తానే పెద్ద ఇంజనీర్ అన్నట్టుగా నాటి సీఎం కేసీఆర్ కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినేలా చేశారు. ఏళ్ల క్రితం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదు. అలా పెండింగు పెట్టిన వాటిని తమ ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వటం ద్వారా దసరా ముందు వారి ఇళ్లలో సంతోషాన్ని నింపుతోంది. కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నవారు బాధ్యతగా పనిచేయాలి. నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి. దశాబ్దాలుగా అద్భుత సేవలందిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టును కొత్త ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కట్టిన మూడేళ్లకే కుంగిన కాళేశ్వరం ప్రాజెక్టును కాదు" అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు కె.కేశవరావు, నేతలు కోదండరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే విధానాలను అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు.

**లేఖలో ఏముందంటే....**

'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో రుణమాఫీ గడువును ఈ ఏడాది ఆగస్టు 15 వరకు పెంచింది. కానీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని సీఎం రేవంత్ చేసిన ప్రకటన పూర్తి అబద్ధమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రూ.లక్ష లోపు రుణం 2.99 లక్షల మందికి, రూ.లక్షన్నర లోపు 1.30లక్షల మందికి, రూ.2లక్షల వరకు 65,231 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి.

**రూ.2లక్షలకు పైబడి చెల్లించినా...**

రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే రైతులు పైబడిన మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని హామీ ఇచ్చింది. రైతులు ఈ మొత్తాన్ని చెల్లించినా రుణమాఫీ జరగలేని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. మరోవైపు చాలా మంది రైతులు సీఎం మాటను నమ్మి పంట రుణమాఫీకి అర్హత కోసం ప్రైవేట్ రుణాలు అధిక వడ్డీకి తీసుకున్నారు. అయితే రుణమాఫీకి ప్రభుత్వం 31 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ద్వారా రూ.72వేల కోట్లు ఇచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దసరా ఇది. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించిన పంట పెట్టుబడి సాయం ఇప్పటికీ ఇవ్వలేదు'అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఎస్‌బీఐ ఇచ్చిన వివరాలు, రూ.2 లక్షలకు మించిన రుణాన్ని చెల్లించిన రైతుల బ్యాంకు రశీదులను లేఖకు జత చేశారు.

**కాంగ్రెస్ మోసాలను అలయ్ బలయ్‌లో చర్చించండి**

దసరాకు గ్రామాలకు వస్తున్న కుటుంబసభ్యులు, స్నేహితులతో అలయ్ బలయ్ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి చర్చించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలును పక్కన పెట్టడంతోపాటు వృద్ధులకు ఆసరా పెన్షన్ కూడా పెంచలేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు నిలిచిపోయిందని, ధాన్యం బోనస్ బోగస్‌గా మారిందని చెప్పారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతికి అతీగతీ లేదన్నారు.

# తెలంగాణ సహా 9 రాష్ట్రాల్లో ఈడీ సోదాలు




## భారీ చిట్‌ఫండ్ కుంభకోణంలో దర్యాప్తు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈడీ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం కలకలం రేపింది. శుక్రవారం ఏకంగా 9 రాష్ట్రాల్లోని 44 ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. ఇందులో తెలంగాణతో పాటు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్(పీఏసీఎల్)కు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్లు ఈడీ తెలిపింది. తనిఖీల్లో భాగంగా పలువురి నుంచి నేరారోపణ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు శనివారం 'ఎక్స్'లో వెల్లడించింది. కాగా, దాదాపు 5 కోట్ల మంది నుంచి సుమారు రూ. 50 వేల కోట్లు వసూలు చేసిన పీఏసీఎల్... వారికి డిపాజిట్లు చెల్లించకుండా మోసం చేసింది. గత కొన్నేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతూనే ఉంది. పెరల్స్ గ్రూపు వ్యవస్థాపకుడు నిర్మల్‌సింగ్ ఇటీవల తిహాడ్ జైలులో కన్నుమూశారు.

## నేడు ప్రధానితో సీఎం భేటీ

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో హస్తినకు బయల్దేరతారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రధానితో సమావేశమవుతారు. ఆ తర్వాత రైల్వే, సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుస్తారు. మంగళవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రోడ్డురవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో భేటీ అవుతారు. బుడమేరు సహా రాష్ట్రంలో వరదలపై కేంద్రానికి నివేదిక సమర్పించిన తర్వాత తొలిసారి ప్రధానిని చంద్రబాబు కలవనున్నారు. రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడం, వరద సహాయ నిధులు, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలకు ఎలాంటి ఆటంకాలూ లేకుండా చూడడం, పోలవరం నిర్మాణానికి ముందస్తు నిధులపై కూడా చర్చించనున్నారు.

## చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

ముగిసినప్పటికీ.. జనం లక్షలాదిగా తరలిరావడంతో ట్రాఫిక్ సాయంత్రం వరకూ కొనసాగింది. సొమ్మసిల్లి పడిపోయినవారిని అంబులెన్సుల్లో ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. బీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్‌టీఎస్ రైల్వేస్టేషన్లు జనంతో కిక్కిరిసిపోయాయి. కాగా, అంతకుముందు మీడియాలో మెరీనా బీచ్ వద్ద తొక్కిలాట జరిగినట్టు వదంతులు వ్యాపించడంతో ఒకింత ఆందోళన నెలకొంది. ఎయిర్‌షోకు లక్షలాదిమంది వస్తారని తెలిసినా... డీఎంకే ప్రభుత్వం తగిన వసతులు కల్పించకపోవడం వల్లే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నాడీఎంకే నేత, మాజీ మంత్రి డి. జయకుమార్ ఆరోపించారు. వారి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

**కన్నులపండువగా ఎయిర్ షో**

భారత వైమానిక దళం 93వ ఏట అడుగిడిన సందర్భంగా చెన్నై మెరీనా తీరంలో ఆదివారం నిర్వహించిన విన్యాసాలు కన్నుల పండుగలా సాగాయి. ఈ ప్రదర్శనను వీక్షించేందుకు సుమారు 15 లక్షల మందికిపైగా తరలివచ్చారు. దీంతో ఇదొక ప్రపంచ రికార్డుగా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం 11 గంటలకు ప్రారంభమైన ఈ విన్యాసాలు రెండు గంటలపాటు చూపరులను కట్టిపడేశాయి. తొలుత ఎం17 రకానికి చెందిన రెండు హెలికాప్టర్లు మెరుపువేగంతో ఆకాశంలో చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత ఆకాశ్‌గంగా బృందం సభ్యులు ఉగ్రవాదుల నుంచి బందీలను విడిపించే విన్యాసాన్ని ప్రదర్శించారు. ఆరుగురు వీరులు పారాచూట్ల సాయంతో 2వేల అడుగుల ఎత్తు నుంచి జాతీయ పతకాన్ని చేతపట్టుకుని కిందకు దూకడం విస్మయపరచింది. రఫేల్, హార్వర్డ్, తేజస్, మిగ్ రకం యుద్ధ విమానాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. త్వరలో వైమానిక దళంలో చేరనున్న హెచ్‌టీటీ 40 రకం విమానం చేసిన విన్యాసం కూడా చూపరులను మైమరపించింది. ఈ విన్యాసాలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన సతీమణి దుర్గా స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, వైమానిక దళం ఉన్నతాధికారి చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యేక వేదికపై నుంచి తిలకించారు.



## మహిళా సర్పంచ్‌ను తొలగించడం చిన్న విషయం కాదు: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా సర్పంచ్‌ను తొలగించడం సాధారణ విషయం కాదని సుప్రీం కోర్టు పేర్కొంది. ఆమెపై అనర్హతను కొట్టివేస్తూ, సదరు మహిళ సర్పంచ్‌గా కొనసాగేలా ఆదేశాలిచ్చింది. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలోని విచ్‌ఖేడా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మనీశ్ రవీంద్ర పంపాటిల్ అనే మహిళ సేవలందిస్తున్నారు. ఆమె తన అత్తతో కలిసి ప్రభుత్వ భూమిలో కట్టిన ఇంట్లో నివాసం ఉంటోందని కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దాంతో ఆమెను సర్పంచ్‌గా తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలను పంపాటిల్ ఖండించారు. తాను తన భర్త పిల్లలతో కలిసి అద్దె ఇంటో ఉంటున్నాని వెల్లడించారు. దీనిపై ఆ మహిళా సర్పంచ్ రిట్ పిటిషన్ వేయగా బాంబే హైకోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఓ మహిళ సర్పంచ్‌గా ఎన్నికవ్వడాన్ని ఆ గ్రామస్థులు కొంతమంది జీర్ణించుకోలేకపోయారని విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది.




## డిజిటల్ అరెస్టు ఉత్తదే!

### వీడియో కాల్‌తో సీబీఐ, ఈడీ, పోలీసులు అరెస్టు చేయరు

### ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : సీబీఐ, పోలీసులు, కస్టమ్స్ విభాగం, ఈడీ లేదా జడ్జిలు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్టు చేయరని భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్టు పేరిట దేశంలో పెరిగిపోతోన్న మోసాలను దృష్టిలో ఉంచుకుని ఈమేరకు ప్రజలను అప్రమత్తం చేస్తూ శనివారం వివరణ జారీ చేసింది. డిజిటల్ అరెస్టు అనేది మోసం అని తెలిపింది. వాట్సాప్, స్కైప్ వంటి వీడియో కాల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. వీటిపై ప్రజలు సెంట్రల్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తెలియజేసింది. మోసగాళ్లు బాధితులకు ఎస్ఎమ్మెస్ పంపడం లేదా వీడియో కాల్ చేయడం ద్వారా తాము ఫలానా ప్రభుత్వ ఏజెన్సీ అధికారులమని నమ్మిస్తున్నారు. తర్వాత ఆ వ్యక్తి లేదా అతని కుటుంబసభ్యులను డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ వంటి నేరాల్లో పట్టుకున్నట్లు చెప్పి డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఆన్‌లైన్‌లో డబ్బు పంపించమని కోరుతున్నారు.



## 74వ వార్డు లో శ్రీశ్రీశ్రీ దుర్గదేవి శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,6అక్టోబర్

74 వ వార్డులో దయాల్ నగర్ బజాజ్ షోరూం పక్క వీధి లో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి మహోత్సవాల సందర్భంగా అన్న సమారాధన జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా దుర్గా దేవిని పూజించుకుని అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు వంశి రెడ్డి మాట్లాడుతూ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ప్రతి సంవత్సరము శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు మరియు అగ్నిగుండం మరియు అన్న సమారాధన జరిపించడం నన్ను ముఖ్య అతిథిగా పిలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది దుర్గాదేవి ఆశీస్సులు ఈ గ్రామం ప్రజలందరి పైన మరియు మన గాజువాక నియోజకవర్గం ప్రజలందరికీ ఆ తల్లి ఆశీస్సులు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను బజాజ్ షోరూం పక్క వీధి గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఇలానే ఆ దుర్గాదేవి అమ్మవారి పూజలు పునస్కారాలు చేయండి భక్తుల్ని ఉత్సాహ పరచండి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయి ఏ అవసరం వచ్చిన నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో గిన్ని అప్పల రెడ్డి. బైరెడ్డి. బోయి ఆటో శివారెడ్డి. మద్ది వెంకటరమణారెడ్డి. పైడి రాజు. మరియు లక్ష్మీ గణపతి యూత్ అసోసియేషన్. గ్రామ పెద్దలు. మహిళలు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అక్టోబర్ నెల అన్నదానం

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, అక్టోబర్ 06.

అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నేడు ఎన్ఆర్ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అక్టోబర్ నెలలో మొదట అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా నేడు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు ఉదయం 11:30 నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరకు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నేడు వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసినట్లు ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ ఘట్టం రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆ దారిన వెళ్లే బాట చారులు సైతం ఆకలి తీర్చుకున్నారు. కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం ప్రస్తావ- నలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మాన్యశ్రీ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి స్థాపించారని పబ్లిసిటీ చరవాణి వైరల్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్య గమనిక ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9703105755, 9014184279, 9030068619, 9440883354, 8501005384,





## కన్నమదాసు విగ్రహం వద్ద చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి తెలిపిన దొడ్డా చందు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఉన్న కన్నమదాసు విగ్రహం వద్ద చెత్త వేయటం చాలా బాధకరం గా ఉందని, అక్కడ చెత్త వేసే వారి పైన తక్షణమే చెర్యలు తీసుకోవాలని, పురపాలకసంఘ కమిషనర్ గా కొత్తగా బాధ్యతలు తీసుకున్నధూళిపాళ్ళ వేణుబాబు కి25 వ వార్డు ఇంచార్జ్ దొడ్డా. చందు ఆదివారం తెలియజేయడం జరిగింది.

# కారంపూడి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

మండలంలోని పేటసన్నిగండ్ల, కారంపూడి, ఒప్పిచర్ల గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 30లక్షల రూ.లతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్లను నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం కారంపూడి పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో నాబార్డ్ నిధులు 2 కోట్లరూపాయలతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. అలాగే నరమాలపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు , పల్నాటి పులి గా పేరుగాంచిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి, రాయలసీమ ముద్దుబిడ్డ పరిటాల రవి విగ్రహాల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి చేపట్టారు. అనంతరం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, బుసా రామాంజనేయులు, కారంపూడి సర్పంచ్ బాణావత్ సరస్వతి బాయి , పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి రాము, టిడిపి రాష్ట్ర ఎస్టీ నాయకులు యం.ధారూ నాయక్, యాగంటి మల్లికార్జున రావు, కుర్రి శివారెడ్డి, గోళ్ల సురేష్ యాదవ్, గోరంట్ల నాగేశ్వరావు, తుపాకులు రత్తయ్య , కర్ణ సైదారావు , కాటంరెడ్డి నాగలక్ష్మి , కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ, బొల్నేడి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పలిశెట్టి రాఘవ, కొండపల్లి అప్పారావు, మాదల సత్యనారాయణ, చావా వీరాంజనేయులు, గాడిపత్రి పూర్ణ , ఉన్నం హరిబాబు , నీళ్ల అంజయ్య, ఎంపీడీఓ గంటా శ్రీనివాస్ రెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి , కారంపూడి పంచాయతీ సెక్రెటరీ కసిన్య నాయక్ తోపాటు మండల అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు కూటమి నాయకులు



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6

లక్కిడి పల్లి మండలం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని ఐదు రోజుల క్రితం జనసముద్రం న్యూస్ పేపర్లో సలీం ఆధ్వర్యంలో జరుగును అని వచ్చినటువంటి వార్తకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు మహిళలు, కార్యకర్తలుఅందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కూటమి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు అలాగే సలీం మాట్లాడుతూప్రతి ఒక్కరూ రక్త ధాతలుగా మారి మరొకరి ప్రాణదాతలుగా నిలవాలని తెలియజేశాడు లక్కిరెడ్డిపల్లె హెల్పింగ్ సంస్థ మండలంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.యువత ఉత్సాహంగా పాల్గొని 50 మంది కి పైగా రక్తదానం చేసినట్లు తెలిపారు.మన రక్తము మరొకరికి దానం చేయడం వల్ల మరొకరికి ప్రాణం నిలబెట్టినవారం అవుతామని వారు అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒక్క సారీ రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.ఆపదలో ఉన్న వారికి మన రక్తం మరొకరి ప్రాణం నిలబెడుతుందని అన్నారు.రక్తం దానం చేయడంలో యువత ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు. రాబోయే రోజుల్లో లక్కిరెడ్డిపల్లె హెల్పింగ్ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని బ్లడ్ క్యాంప్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు.రక్తదానం చేయడానికి యువతను ముందుకు తీసుకొస్తు ఉమన్నారు. ఎవరైనా ఆపద సమయంలో ఉంటే రక్తం దానం చేయడానికి తమ యువత ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలుపుతూ ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి షపి నాయక్ మండల జనసేన ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ మండల బిజెపి అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, కావాలి ఆంజనేయులు, టిడిపి ప్రచార కార్యదర్శి, విశ్వనాథ్, మన్సూర్, సలీం, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య హై స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజి, చింతకుంట వారి పల్లె యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు శ్రీ మాతా అన్నపూర్ణాదేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు




జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని 7వ వార్డు సొసైటీ కాలనీ లో దేవీ నవరాత్రుల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం శ్రీ మాతా అన్నపూర్ణాదేవి గా అమ్మవారు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## యర్రబాలెం లో లలితా త్రిపురసుందరీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం దసరా పండుగ సందర్భంగా జరుగుతున్న దేవీ నవరాత్రుల్లో భాగంగా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని కనకదుర్గమ్మ దేవాలయం లో అమ్మవారు 4వ రోజైన ఆదివారం లలితా త్రిపురసుందరీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



## వర్షాలు కురిపించి ప్రజలను కరుణించి కాపాడు గంగమ్మ తల్లి వేలాదిమంది భక్తులు తో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం.

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవత కి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి,తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం కి భక్తులు తరలి రావడంతో క్యులైన్ లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు.భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్ప లేదు.ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది.ఆలయ చైర్మన్ రెడేయ్య, ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్ లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా , యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## ఉప్పలపాడు లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో కోటి 76 లక్షల రూ.ల అంచనా విలువ తో నాడు - నేడు నిధుల ద్వారా నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు సమావేశం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 6

లక్కిరెడ్డిపల్లి మండలంలో అనంతపురం గంగమ్మ తల్లి సన్నిధిలో సమావేశం వేంపల్లి వాస్తవులు శివ గంగరాజు ఆధ్వర్యంలో సమావేశం, చేయడం జరిగింది సంగమేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు కలవడం జరిగింది .మాట్లాడుతూ మాదిగల సమస్యలు ఏమైనా , ఎస్సీలకు అన్ని విధాలుగా హక్కులకు కల్పించాలని ఆయన వారితో వివరించారు విజయవాడ తణుకు చంద్రబాబు కృతజ్ఞత యాత్రను జయప్రదం చేయండి ఆయన కోరారు మాదిగలందరూ ఐకమత్యంగా ఉండాలని ఐక్యతగా కలిసి ముందుకు రావాలని అన్నమయ్య జిల్లాలో మండల వారీగా కమిటీలు వేసి అధ్యక్షులు ఎన్నుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాలెం రామంజులు, అంజి, బాబు రఘురామ, రాంబాబు, ఆంజనేయులు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి

రాయచోటి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 6

రాయచోటి పట్టణంలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన షరీఫ్ వివాహ వేడుకలలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మౌర్యరెడ్డి మాట్లాడుతూ...సాంప్రదాయబద్ధంగా వివాహం చేసుకొని ఒక్కటైన నూతన జంటకు టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మౌర్యరెడ్డి గారికి షరీఫ్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు.



## అక్టోబర్ 9న విజయవాడలో జరగనున్న కుల జనగణన మహా ధర్నాను విజయవంతం చేయాలి : గుండాల సైదులు యాదవ్

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, వినుకొండ. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజ్ పార్టీ నాయకులు మాన్యశ్రీ కాన్షిరాం వర్ధంతి సందర్భంగా జరగనున్న బీసీల కుల జన గణన మహాధర్నా కరపత్రాలను పల్నాడు జిల్లా ఇన్చార్జ్ గుండాల సైదులు యాదవ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాధర్నా కి పల్నాడు జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని బీసీ సంఘం నాయకులకు మరియు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయని జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన రాయితీలు అందడం లేదని అన్నారు. మరీ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టులను బీసీలకు రిజర్వేషన్ ప్రకారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాసిపోకగుఏసోబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రెండు ఆధిపత్య కులాలు రెండు పార్టీలను నడుపుతున్నాయి. ఈ పార్టీల అధికారంలోకి రావడానికి బీసీల ఓట్లు కావాలి, కానీ కుల జనగణన, బీసీ జనాభాను లెక్కించడానికి ఈ రెండు పార్టీలు ముందుకు రావడం లేదు. ఈ రెండు పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి. బహుజన్ సమాజ్ పార్టీ బీసీల పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంత మహా గురువులందరూ బీసీలే అన్ని ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ మరియు పట్టణ ఉపాధ్యక్షులు కంభంపాటి నాగ వంశీ , పట్టణ ట్రెజరర్ ఎనుబరి వరప్రసాద్ , పట్టణ కార్యవర్గ సభ్యులు పూనూరి జాన్సన్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణ ప్రజలు పన్ను బకాయిలు వెంటనే చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని ప్రజలు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన పన్ను బకాయిలను వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధి కి తోడ్పడాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆస్తి, వాటర్ ట్యాప్ పన్ను బకాయిలు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయన్నారు. మాచర్ల పట్టణాన్ని గ్రీన్ మాచర్ల గా తీర్చిదిద్దటమే లక్ష్యమన్నారు. పట్టణ వాసులు ఎవరైనా తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి కి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పట్టణ వాసులను కోరారు.




## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఆ తర్వాత ఆర్.సి.యం స్కూల్లో ఏర్పాటుచేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ . లలిత్ సాగర్ ప్రారంభించారు . వీరితోపాటు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు. మున్సిపల్ చైర్ పర్సన్. నారపు చిట్టి పిచ్చయ్య. దొనకొండ . కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు. నాగులపాటి శివ కోటేశ్వరరావు. పిడతల నెమలయ్య. శంకరా కంటి ఆసుపత్రి సిబ్బంది. టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గజదొంగ ను పట్టుకున్న రాజంపేట పోలీసులు.

**రూ.6.93 లక్షలు విలువ చేసే 138.76 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన: డిఎస్పి సుధాకర్.**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 6 జనసముద్రం వీడియోస్**



అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా ఏస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు మేరకు, రాజంపేట పోలీస్ స్టేషన్ లో నేడు ఆదివారం డీస్పీ సుధాకర్ విలేకరుల తో మాట్లాడుతు,, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.6.93 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నమన్నారు. రాజంపేట పట్టణం కృష్ణానగర్ లో నివాసం వుంటున్న లెక్చరర్ కొప్పు నాగరాజు (42) ఇంట్లో చోరీ జరిగిందని, ఈ చోరీకి సంబంధించి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. సి.ఐ కె యల్లమరాజు, ఎస్.ఐలు వి నాగేశ్వరరావు, వి యల్ ప్రసాద్ రెడ్డిలు తమ సిబ్బందితో ఒక టీంగా ఏర్పాటు చేసి చోరీ జరిగిన స్థలాన్ని పరిశీలించి అక్కడ లభించిన ఆధారాల మేరకు దర్యాప్తు తీవ్రతరం చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం పల్లంపేటకు చెందిన వేములపల్లి విజయ్ కుమార్ (29) అనే ముద్దాయిని శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రాజంపేట పట్టణం రైల్వేబ్రిడ్జి కింద పట్టుకొని దొంగలించిన సొత్తు అంతా రికవరీ చేశామన్నారు. తని వద్ద నుండి రూ. 6.93 లక్షలు విలువ చేసే 138.76 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.9,650లు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫిర్యాదుదారుడు కొప్పు నాగరాజు తన ఇంటి గ్రిల్ డోర్ తాళం వేసి, తాళాలను ఇంట్లోని సోపా పైన కనపడే విధంగా వుంచడంతో పాటు బీరువాకు తాళాలు వేసి తాళాలు తన ప్యాంట్ లోవేసుకొని తన డూప్లెక్స్ హౌస్ లో ని మొదటి అంతస్థులో నిద్రించారని,. ముద్దాయి కిటికీలోని ఆ తాళాలను తీసుకొని, తాళాల సహాయంతనే ఇంటి తాళాలు తీసి దొంగతనం చేశారని, వేములపల్లి విజయకుమార్ పాత నేర చరిత్ర కలిగిన వారని, వివిధ పోలీసు స్టేషన్ లలో 44 దొంగతనాల కేసులు వున్నాయని,.కొన్ని కేసుల్లో శిక్షపడగా, మరికొన్ని కేసులు ఇంకా కోర్టులో పెండింగ్ లో వున్నాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎవరికి దొరకకుండా రాత్రి వేళల్లో రైల్వేస్టేషన్ కు సమీపంలోని ఇళ్లలో దొంగతనాలు చేస్తున్నారన్నారు . ఆ విధంగా గత రెండు సంవత్సరాలుగా ఈ దొంగతనంతో పాటు సామర్లకోట పోలీసు స్టేషన్ పరిధిలో 3 దొంగతనాలు, రాజమండ్రి పోలీసు స్టేషన్ పరిధిలో 2, అనపర్తి పోలీసు స్టేషన్ పరిధిలో 2, తాడేపల్లె గూడెం పోలీసు స్టేషన్ లో 2, తణుకు పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి, ద్వారకా తిరుమల పోలీసు స్టేషన్ పరిధిలో ఒకటి దొంగతనాలు చేశారన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో 11 దొంగతనాలకు పాల్పడ్డా రన్నారు. ప్రజలు వీలైనంత వరకు వారి వారి ఇండ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు పోలీసు వారికి సమాచారం ఇస్తే ఆ ఏరియాలో పోలీసు పెట్రోలింగ్ ద్వారా నిఘా వుంచు తామన్నారు. ప్రజలు అందరూ పోలీసులు ఇచ్చే సమాచారాన్ని గమనిస్తూ వుండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయకుడు దొంగతనం కేసును చేధించిన పోలీసు సిబ్బందిని అభినందించారని డి.ఎస్పీ తెలిపారు.

## మద్యం షాప్ లకు దరఖాస్తు లు చేసుకోండి....Excise ESP మధుసూదన్.




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 6 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రాజంపేట లో నేడు ఆదివారం ఎక్సయిజ్ కార్యాలయం లో... ఎక్సైజ్ ఈ ఏస్పీ మధుసూదన్ మీడియా తో మాట్లాడుతు... ఎక్సైజ్ స్టేషన్ ని తనిఖీ చేసి అప్లికేషన్ ఆన్లైన్ ద్వారా లేదా ఆఫ్లైన్ ద్వారా డిడి రూపంలో దరఖాస్తు చేసుకోవచ్చుని ప్రెస్ మీట్ ద్వారా తెలిపేరు. 2024-2026 ఎక్సైజ్ పాలసీలో భాగంగా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా మొత్తం 111 మద్యం షాప్ లు కు అనుమతి వచ్చిందని, రాజంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధి నందు 20 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదలైంది, రాజంపేట మున్సిపాలిటీ నందు 8 మద్యం షాపులు, రాజంపేట రూరల్ నందు 3 మద్యం షాపులు, నందలూరు మండలం నందు 3 మద్యం షాపులు, పెనగలూర్ మండలం నందు 3 మద్యం షాపులు, పుల్లంపేట మండలం నందు 3 మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అప్లికేషన్ ఫీజు 2 లక్షలు ఉంటుందని డిడి ద్వారా గాని ఆన్లైన్ చలానా రూపంలో గానీ 9.10.24 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. 11.10.2024 వ తేదీన లాటరీ పద్ధతిలో ఉదయం 8 గంటల నుంచి లాటరీ జరుగు ప్రదేశం, లయ గార్డెన్స్ పుష్యమి గ్రూప్ ఆఫ్ ఫంక్షన్ హాల్ పీలేరు రోడ్ రాయచోటి నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ డిప్ తీయడం జరుగుతుందని ఆసక్తి గలవారు రెండు పాస్ ఫోటోలు , ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చని మద్యం షాపులకు లక్కీ డిప్ లాటరీ ద్వారా పారదర్శకంగా టెండర్లు ప్రక్రియ జరుగుతుందని, కొంతమంది అపోహలు చెబితే నమ్మవద్దని అన్నారు. వివరాలకు 9440902595 రాజంపేట ఇన్స్పెక్టర్ను ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ సీఐ మల్లిక, యస్ ఐ లు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో సర్వమంగళ దేవి అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్,అక్టోబర్ 06



మండల కేంద్రంలోని విశ్వ భారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారిని 500 రూపాయలు , 200 రూపాయలు , 100 రూపాయలతో ప్రత్యేక మాలతో అమ్మవారిని ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాప కులు చంద్రశేఖర్ రెడ్డి, ఓబులేశ్వరమ్మ ,ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి , భూదే వమ్మ ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.



## మార్కెండెయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

ఆమనగల్లు పట్టణంలో స్థానిక మార్కండేయ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అదివారం లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పాఠశాల నుండి వచ్చిన వేద విద్యార్థులు వేద పారాయణాలు చేశారు. అనంతరం భక్తులు పేద ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ, కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీనివాస్, ఎంగలి యాదగిరి, గాజుల శ్రీనివాస్, మామిడి శెట్టి రవి, దోర్నాల ఈశ్వరయ్య, బావాండ్ల ఆంజనేయులు, గాజుల సత్యనారాయణ, వాస్, ఎంగలి రమేష్, మస్న మురళీధర్, ఎంగలి ప్రసాద్, భావండ్ల భాస్కర్, బోడలింగం, తిరుపతయ్య, అంజయ్య, శివకుమార్, ఎంగలి శ్రీధర్. పూజారులు చెర్కు శివ, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి కౌన్సిలర్ చేయూత

జనసముద్రం న్యూస్(అక్టోబర్ 06) హుజురాబాద్. హుజురాబాద్ పట్టణంలోని 19వ వార్డులో గాలిబు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఐదవ వార్డ్ కౌన్సిలర్ అపరాజ ముత్యం రాజు,కొలిపాక రమేష్ చేయూత అందించారు. ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట బూమ్ రాము,స్వామి,సొల్లు సాగర్, అపరాజ రాములు, రాజకుమార్ తో పాటు మృతునికుటుంబ సభ్యులుఉన్నారు.



## నేడు పుంగనూరులో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీమతి అనిత వంగలపూడి

పుంగనూరు దినపత్రిక జనసముద్రం అక్టోబర్, 6

ఇటీవల హత్యకు గురైన చిన్నారి అస్పియా కుటుంబాన్ని పరామర్శించిన హెూం మంత్రి గారు,ఇతర మంత్రులు పుంగనూరు మంత్రుల పర్యటనలో పాల్గొన్న తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు నేడు పుంగనూరు పట్టణంలో పర్యటిస్తూ ఇటీవల హత్యకు గురైన చిన్నారి అస్పియాకుటుంబాన్ని పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు శ్రీమతి అనిత వంగలపూడి గారు,రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు,మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ గారు ,తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష,పుంగనూరు ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ప్రభు త్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని మంత్రుల హామీ. ఈకార్యక్రమం లో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ ఆనంద ఆశ్రమంలో నాలుగో రోజు శరన్నవరాత్రుల మహెూత్సవములు

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగరంలో గల ఆనందాశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీ రాజేశ్వరి దేవి అమ్మవారు శ్రీ శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం 7 గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారికి 18 రకాల కూరగాయలతో అలంకరణలు చేసి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమ పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తులకు మనీ బాబు శర్మ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది శ్రీ భైరవానంద స్వామి మాట్లాడుతూ రేపు అమ్మవారు అన్నపూర్ణేశ్వరి గా దర్శనమిస్తారని తెలియజేయడం జరిగింది



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే రజకులకు సంపూర్ణ మద్దతు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

### – రజకులు జెడ్పీటీసీ,ఎంపిటిసి,సర్పంచ్ లుగా పోటీ చేయాలి మోత్కూరు వెంకటేష్.

జనసముద్రం న్యూస్(అక్టోబర్ 06) హుజురాబాద్. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రాకంచెర్ల ఆశ్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్,పరిగి నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్.యాదయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,జిల్లా గౌరవ అధ్యక్షులు సి.హెచ్ మొగిలయ్య హాజరై మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాల్లో ఉన్న రజక నాయకులు జెడ్పీటీసీ ఎంపిటిసి సర్పంచ్ వార్డు మెంబర్ లుగా పోటీ చేయాలని అందుకోసం ఇప్పటినుంచే అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు.రజకులు రాజకీయంగా ఎదిగితేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు మన హక్కులను సంపాదించుకోవడం చాలా సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ రజక కులస్తులు పోటీ చేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులు ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో రజకులు రాజకీయంగా ఎదగాలని అందుకు తెలంగాణా రజక రిజర్వేషన్ సమితి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.మండల సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య,పూడూరు మండల ఉపాధ్యక్షులు వీరన్న,పరిగి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేష్,బుచ్చన్న,నియోజకవర్గ కార్యదర్శి నర్సిములు,బందయ్య, జగన్,రవి పాల్గొన్నారు.





## జై నూర్ కు చెందిన ఆదివాసి మహిళ గాంధీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్

### – ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదివాసీ మహిళకు చికిత్స పూర్తి కావడంతో ఆదివారం ఉదయం డిశ్చార్జ్ చేశారు.ఈ మేరకు మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క, డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.నగదు,దుస్తులను అందించి వాహనంలో ఆమెను స్వగ్రామానికి పంపించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బాధితురాలి ఆరోగ్యం కుదుటపడడంతో అన్ని విధాలుగా వైద్య పరీక్షలు చేసిన వైద్యులు డిశ్చార్జ్ చేయటం జరిగిందని తెలిపారు. ఆదివాసి ఆడబిడ్డపై దాడి జరిగిందని తెలియగానే ప్రభుత్వం వెంటనే స్పందించిందని గుర్తు చేశారు. బాధితురాలికి అండగా నిల్చామని, ఆమెను అన్ని విధాలుగా ఆదుకుంటామని వివరించారు.

## పండుగకు సొంతూరు వస్తున్న సీఎం సార్

వెల్దండ,అక్టోబర్,07(జనసముద్రం న్యూస్)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి పండుగ సందర్భంగా వారి సొంతూరు అయినా కొండారెడ్డిపల్లి గ్రామానికి రాబోతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు,చాలా సంవత్సరాల నుండి హైదరాబాదులో ఉన్నారు, పండుగను మాత్రం సొంత ఊరిలోనే జరుపుకుంటారని తెలిపారు,ఈ ఏడాది ముఖ్యమంత్రి అయ్యి కూడా కొండారెడ్డిపల్లి సొంత నివాసంలోనే జరుపుకోవడం విశేషం, ముఖ్యమంత్రి రాకతో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు, గ్రామంలో నిర్మాణం అవుతున్న పలు అభివృద్ధి పనులను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు

## జన్నారం మండల మాదిగ సంఘము కమీటీ ఎన్నిక

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 జన్నారం మండలంలోని జన్నారం మండల మాదిగ సంఘము కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం రోజున మాదిగ సంఘ పెద్దల ఆధ్వర్యంలో పూర్తి స్తాయిలో జన్నారం మండల కమీటీ ని ఎన్నుకున్నారు. కమీటీ సభ్యులను మాదిగ సంఘా పెద్దలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. జన్నారం మండల మాదిగ కమిటీ సభ్యులు1. అధ్యక్షులు – కొండూకురి ప్రభుదాస్ 2. ప్రధాన కార్యదర్శి– జంగం రవి3. ఉపాధ్యక్షులు– బచ్చల కృష్ణ4. ఉపాధ్యక్షులు కొండుకురిలిరాజు దళిత రత్న అవార్డు గ్రహీత 5. కోశాధికారి– మంద రాజేష్6. ప్రచార కార్యదర్శి–ముల్కల్ల రమేష్7. సంయుక్త కార్యదర్శి– మొలంగిరి చంద్రయ్య8. సలహాదారులు– కుంటల దుబ్బయ్య కత్తెర పాక రాజేష్ తదితరులను ఎన్నుకున్నారు

# మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం

### మున్సిపాలిటీగా మారనున్న మునుగోడు నియోజకవర్గ కేంద్రం

### ఒకే చోట అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు

### ఒకే చోట ప్రభుత్వ ఎడ్యుకేషన్ సంస్థలు, ఒకే చోట ఇంటిగ్రేటెడ్ మార్కెట్

### ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం బస్సు ఎక్కి మహిళలతో ప్రయాణం చేస్తూ...

### ఆర్టీసీ డ్రైవర్ని సమస్య అడిగి తెలుసుకున్న..





జన సముద్రం న్యూస్ తెలంగాణ స్టాప్:మునుగోడు మండల కేంద్రంలో పలు ప్రదేశాలను కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ దాని ముందే ఉన్న అంగడి ప్రదేశం, పోలీస్ స్టేషన్ భవనం, మునుగోడు ఎస్సీ బాలుర వసతి గృహ భవనం, ఒకేచోట అన్ని ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఉండేలా వాటికి అవసరమయ్యే స్థలం అన్నింటినీ కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా మార్పులు చేయాలని, వెజ్ – నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ఒకే ప్రదేశంలో ఉండాలన్నారు..భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు జరగాలన్నారు. డిగ్రీ ఇంటర్ పాలిటెక్నిక్ లాంటి కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసుకోవాలని తన ఆలోచనలను మండల నాయకులకు వివరించారు... నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మునుగోడు పట్టణాన్ని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .దాంట్లో భాగంగానే మునుగోడు నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేయడానికి వాటికి కావాల్సిన ప్రపోజల్స్ని తొందరలోనే తెప్పించుకొని ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఆర్టీసీ బస్సు ఎక్కిన రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మునుగోడు బస్ స్టేషన్ సందర్శించారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అప్పుడే చౌటుప్పల్ నుండి మునుగోడు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మునుగోడు బస్టాండ్ కి రావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కి మహిళలను పలకరించారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఎలా ఉందని కాసేపు ముచ్చటించారు. ప్రతిరోజు ఎంతమంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని డ్రైవర్ ని అడిగి తెలుసుకున్నారు.



## ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### - 28ఎండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న వంద మంది 1996-97పూర్వ విద్యార్థులు

చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 28ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని దాదాపు 100మంది పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు చీకోటి రమణయ్య, రవీందర్,తిరుపతి,పూర్వ విద్యార్థులు బరిగెల సంపత్,అప్పాల సమ్మయ్య,అబ్బాస్, మార్క పరశురాములు,కూన పరిషరాములు,పల్లె శ్రీనివాస్, జనగాటి శ్రీనివాస్,తాటిపల్లి సంపత్, పొన్నం తిరుపతి,గుమ్మడి స్వామి,పున్నం రవీందర్,వంశీ, బందుల తిరుపతి,బరిగేల మోహన్, కనకం రవీందర్, శ్రీనివాసచారి,రాములు,చంద్రారెడ్డి,చానకొండ రవీందర్, నజీ ముద్దీన్, వెంకటేశ్వర్లు,కవిత రెడ్డి,సరిత, మధుసూదన్ రెడ్డి,బ్రహ్మచారి, సంతోష్ రెడ్డి,పల్లె శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్,సరిత మంజుల,నర్ర సుజాత విజయనిర్మల ,ఇందిర ,శారద, వనిత, రమ, శ్రీలత,ముంతాజ్ ఫైజిమ తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం జిల్లాలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

వెల్దండా,అక్టోబర్,07(జనసముద్రం న్యూస్)

సోమవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ లో బయలుదేరి 3 గంటలకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3:30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభించి, సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు కల్వకుర్తి పట్టణంలోని సిసి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీ ని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు కల్వకుర్తి మండలం లోని గుండూర్ చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభించి, అనంతరం సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

## ప్రజాసేవకే ‘అర్ధ’ జీవితం అంకితం

### - ఒక్క మార్కుతో ప్రభుత్వ కొలువు దూరం చేసుకున్న ఏ.వి.రావు

### - ప్రజా చైతన్యమే పరమావధిగా ముందుకు సాగుతున్న వైనం

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 06 (భద్రాచలం) :



ఏదో సాధించాలన్న కృషి, పట్టుదలతో ఉన్నత విద్యనభ్యసించాడు ఆ యువకుడు... హిందీలో ప్రావీణ్యం సంపాదించి బిఇడి పూర్తి చేశాడు. అనంతరం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి... కేవలం ఒకే ఒక్క మార్కుతో ప్రభుత్వ కొలువను దూరం చేసుకున్నాడు. అయినా అధైర్యపడకుండా తనకు ఇష్టమైన, జాతీయ భాష అయిన హిందీ భాష ప్రాముఖ్యత తెలుసుకుని ఏజన్సీ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి హిందీ భాషను చేరువ చేయాలనే సంకల్పంతో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి నేర్పిస్తున్నారు. మరోపక్క బిఎస్సీ గణితం కూడా పూర్తి చేశాడు. తనకు ప్రభుత్వ ఉద్యోగం రాకున్నా విద్యార్థులకు ట్యూషన్లు చెబుతూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ‘అర్ధ’ జీవితం ప్రజా జీవితానికే అంకితమై సేవలందిస్తున్న ‘అర్ధ’ వెంకటేశ్వరరావు(ఏ.వి.రావు) గురించి ‘జన సముద్రం న్యూస్’ ప్రత్యేక కథనం... భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన ఏ.వి.రావు పేరు ఈ ప్రాంతవాసులకు సుపరిచితమే. తాను చదివిన చదువుకు ఉద్యోగం రాలేదని నిరాశ చెందకుండా... ఏ పని అయినా సంకోచించకుండా ఎదుటివారు ఏమనుకుంటారోననే ఆలోచన మనస్సులోకి రానీయకుండా తన కుటుంబాన్ని పోషించుకోవడానికి విద్యార్థులకు ట్యూషన్లు చెప్పడం దగ్గరి నుంచి కోడిగుడ్ల విక్రయాలు చేపట్టడం సైతం చేశారు ఏ.వి. రావు. మరోపక్క బహుజన సంక్షే పరిషత్ (బిఎస్పీ)లో చేరి కొంత కాలం సేవలందించిన ఏవిరావు 2014 ఎన్నికల్లో భద్రాచలంలో జడ్పిటిసిగా పోటీ చేశారు. అనంతరం పార్టీ నుంచి బయటకు వచ్చి బహుజన సంక్షేమ పరిషత్ సంఘాన్ని తన సొంతంగా ఏర్పాటు చేసుకుని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటున్నారు. సమస్య అంటూ తన వద్దకు వచ్చిన వారికి విలువైన సూచనలు, సలహాలు అందించి వారు ఆయా సమస్యల నుంచి బయటకు పడేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. 53 సంవత్సరాల తన సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని.. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న ఏ.వి.రావు నేటి యువతకు ఆదర్శమని చెప్పవచ్చు.



## తన్నీరు నాగేశ్వరావును కు శుభాకాంక్షలు తెలిపిన బోనకల్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 6:– జగ్గయ్యపేట నియోజకవర్గంనికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్తగా తన్నీరు నాగేశ్వరరావునియామకమయ్యారు. జగ్గయ్యపేట నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు బోనకల్ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు, మండల నాయకులు మర్రి ప్రేమ్ కుమార్, నబి సాహెబ్, మందా నాగరాజు, షరీఫ్, ముబ్బల్ల తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ గిరి నృత్యోత్సవం లో జన్నారం విద్యార్థుల ప్రతిభ

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం పట్టణంలోని పాఠశాల విద్యార్థినిలు భద్రాద్రి సంస్కృత వారధి ఆధ్వర్యంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీస్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన నృత్యోత్సవం కార్యక్రమంలో జన్నారం పట్టణానికి చెందిన నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభ కు గాను ప్రశంస పత్రాలతో పాటు శాలువాలతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ మాట్లాడుతూ నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి సాంస్కృతిక వారధి నిర్వాహకులతో పాటు నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ పాల్గొన్నారు.



## ఉదారత చాటుకున్న భాగం ఫౌండేషన్

గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి 10 వేలు ఆర్థిక సాయం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 6:- భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పొదిలం రోహిత్ కి గుండెలో రంధ్ర ఉండటంతో ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం సాయమందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా రోహిత్ ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భాగం రాకేష్ సేవ గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యవసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్, మర్రి హరీష్, గోపి, వెంకటకృష్ణ, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6 మహబూబాబాద్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన సందర్భంగా 21వ వార్డు మహమ్మద్ ఆసిప బియ్యము మరియు కూరగాయలు పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అక్టోబర్ 7 న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6

మహబూబాబాద్ పట్టణ పరిధిలో గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు పాల్పడి అక్టోబర్ 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన దినం పాటించాలని కేంద్ర వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరపాలని పిలుపు భాగంగా మహబూబాబాద్ లో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ పూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయింది. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడింది. ఈ అత్యంత క్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధల య్యారు. వీరే కాకుండా భవనాలు, పాఠశాలల క్రింద మరో 10 వేల మంది సమాధి అయ్యారు. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టింది. ఈ దుశ్చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో అక్టోబర్ 7వ తేదీన నిరసన ఈ కార్యక్రమాలను నిర్వహించి, జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపు నిస్తున్నాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బిల్లా కంటి సూర్యం పాల్గొన్నారు



## ఎమ్మెల్యే మురళి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిలువేరు సమ్మయ్య గౌడ్

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6

మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదానం చేసిన చిలువేరు సమ్మి గౌడ్ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఎమ్మెల్యే మురళి నాయక్ కు గారికి గజమాల వేసి శాలువాతో సత్కరించి,ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని,వారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నతమైన పదవులను అవరోధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మురళి నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం మురళి నాయక్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం శిబిరంలో సమ్మయ్య గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,కొండేటి కళాధర్, పబ్బతి సారంగం, వాంకుడోత్ రాజా, పబ్బతి ప్రశాంత్ గౌడ్, భాను,పూస క్రాంతి, అనీల్, ప్రశాంత్ . సాయి తదితరులు పాల్గొన్నారు

# విద్యావ్యవస్థ-నిరుద్యోగ సమస్య పై చర్చ గోష్టి.

### ముఖ్య అతిథులుగా వైద్యులు డాక్టర్ బి.ఎన్ రావు..

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 06) హుజురాబాద్. ప్రస్తుత విద్యా వ్యవస్థ నిరుద్యోగ సమస్యలపై శనివారం రోజున కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో చర్చ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఎన్ రావు హాజరు అయి మాట్లాడుతూ....మనదేశంలో ప్రస్తుత విద్యా విధానం కేవలం పాస్ పర్సెంటేజ్ మీదనే కేంద్రీకృతమై ఉంది. కావాల్సింది నేర్చుకునే పర్సెంటేజ్ పెరగాలి. నాణ్యమైన విద్యను పొందాలంటే సాంప్రదాయ విద్యకు స్వస్తి పలికి,సమకాలీన కాలంలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా విద్యా విధానాన్ని మార్చాలి. నాణ్యమైన విద్యను అందించాలంటే తొలుత పాఠశాలల్లో,కాలేజీల్లో, యూనివర్సిటీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యమివ్వాలి. సరైన టీచింగ్ స్టాఫ్ను అందుబాటులో ఉంచాలి. కాలేజీల్లో,యూనివర్సిటీల్లో ఒకరి వద్ద పని నేర్చుకునే విధానాన్ని (అస్సెంటిష్ షిప్) శిక్షణ విధానాన్ని, లేబరేటరీ పరిశోధన అనుభవాలు, ప్రణాళికలు పర్చరచుకునే విధానాన్ని ప్రవేశపెట్టాలి. మన దేశంలో ఉన్న హయ్యర్ఎడ్యుకేషన్ పొందుపరచిన ప్రమాణాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని అమలు చేయాలి. నాణ్యమైన విద్య లభించకపోవటంతో దేశంలోని లక్షలాది మంది యువత విదేశాలకు వెళ్లి చదువుతున్నారు. దాంతో మన దేశ సంపద బయటి దేశాలకు వెళ్లోంది. అన్నింటికంటే ముఖ్యమైంది విద్యా విధానం పైన పర్యవేక్షణ పద్ధతిని ఏర్పాటు చేసే అవసరం ఎంతైన ఉంది. నిరుద్యోగ సమస్య దేశంలో నిరుద్యోగమనేది ప్రధాన సమస్య. ఇప్పటికప్పుడు దేశంలో 11 కోట్ల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఖాళీగా ఉన్నాయి. ఓవైపు నిరుద్యోగం,మరోవైపు ఉద్యోగ ఖాళీలు,లోపం ఎక్కడ ఉందంటే మన దేశంలో ఉన్న విద్యావిధానానికి,ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యం,శిక్షణ లేకపోవటమే ప్రధాన కారణమని చెప్పొచ్చు. చదువుకున్న యువతే దేశ మానవ వనరు. ఈ మానవ వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధితో పాటు




ఉపాధి కల్పన జరుగుతుంది. మానవ నరులే దేశ సంపద అని చెప్పక తప్పుదు. చైనాలో ప్రతి వెయ్య మంది జనాభాకి 57 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటాయి. అమెరికాలో ప్రతి వెయ్యి మందికి 70 మందికి ఉద్యోగాలు ఉంటాయి. బ్రెజిల్లో ప్రతి వెయ్యి మందికి 115 మందికి, నార్వే దేశంలో ప్రతి వెయ్యి జనాభా 150 మందికి ఉద్యోగ అవకాశాలు అక్కడిదేశాలు కల్పిస్తున్నాయి .కానీ మనదేశంలో మన ప్రభుత్వాలు ఇలాంటి అవకాశాలు ఎందుకు కల్పించవు, ప్రస్తుత మన దేశంలో 100 ఉద్యోగాలు ఉంటే దాంటో ఒకటి, లేదా రెండు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు,నిరుద్యోగ సమస్య పోవాలంటే బడ్జెట్లో డెవలప్మెంట్ రంగాలకు బడ్జెట్ కేటాయించాలి. దాని వల్ల అభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన మెరుగుపడుతుంది. ఎక్కువ నిధులు విద్యా,వైద్య,వ్యవసాయం,మౌలిక వసతులు స్కూల్ డెవలప్మెంట్ రంగాలకు బడ్జెట్ కేటాయించాలి దానివల్ల అభివృద్ధి తో పాటు ఉద్యోగ కల్పన మెరుగుపడుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాళోజి వాకర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అనంతరంలో జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ కాళోజి వాకర్స్ అసోసియేషన్ 2012లో ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటికి 12 వసంతాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. అసోసియేషన్ ఏర్పడిన నాటినుండి ఆరోగ్యపరమైన అంశాల పైన అవగాహన కల్పించడంతోపాటు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ గా కొనసాగుతుందని, ఇక ముందు కూడా కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి కాలోజీ ఆశయాలను పూర్తిని ముందుకు తీసుకునే విధంగా అసోసియేషన్ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న,దేవుడి మధుసూదన్ రెడ్డి,గోనె శ్యామ్ రావు, రావుల సతీష్ రెడ్డి, మందాటి మధుసూదన్ రావు, తోడేటి వెంకన్న, రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్,బూర్ల ప్రభాకర్,పులి దామోదర్,వేముల రవీందర్, పొక్కుల సదానందం, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, మెంతుల శ్రీను,




గులగట్టు మురళి, జర్పుల వీరన్న, బి.యం.రెడ్డి, నల్లు దేవేందర్ రెడ్డి, కుర్ర మహేష్, నరసింహారావు, దేవ్ సింగ్, పడాల పరమేశ్వర్, ఓలం విద్యాసాగర్, కుర్ర మహేష్, నరసింహారావు, ఆరుద్ర పరమాత్మ చారి, రాధాకృష్ణ, లింగాల సాగర్, రాంబాబు, కిషన్, డోలి జగదీశ్వర్, రవీందర్ నాయక్, రామచంద్రయ్య, గాంతి దేవేందర్ రెడ్డి, బిక్షపతి, వాసం నాగేశ్వరరావు, పి రవికుమార్, బద్రు, 150 మంది అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 06) హుజురాబాద్. అపురూపమైన ఆ రోజులెంతో అమూల్యమైనవి 25 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత నేడు ఆహ్వానిస్తోంది, స్నేహ పరిమళాలతో ఆనందంగా పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా,మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతు న్నారు. ఆదివారం స్థానిక హుజురాబాద్ పట్టణంలోని నవ భారతి విద్యాలయంలో ఘనంగా " పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" 1998 – 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు ,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఏ వ్యక్తికైనా తల్లి మొదటి గురువు తదుపరి విద్యను బోధించిన గురువు రెండవ గురువని విద్యార్థులు అన్నారు. నవ మాసాలు మోసి కనిపించినది తల్లి అయితే,భాహ్య ప్రపంచాన్ని గురించి,భాష, భావన ,క్రమశిక్షణ, మంచి నడవడిక తెలియజేసేది గురువు. గురువు అనేవాడు సన్మార్గంలో నడిపించేవాడు, గురువే ఆదిమూలమని విద్యార్థులు ఈ సమావేశంలో తెలిపారు .ప్రధానోపాధ్యాయులైన తిప్పర్తి రమణారెడ్డి – వనమాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ప్రధానోపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే ప్రధానోపాధ్యాయ దంపతులను ఉపాధ్యాయ బృందం కూడా శాలువాతో సన్మానించి సత్కరించారు. అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎక్కడో నలుమూలగా ఉండే వారిని ఏకీకృతం చేసి వారి సమాచారాన్ని సేకరించి ఒక వేదిక మీద ఏర్పాటుకు కృషి చేసినందుకు ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు తిప్పర్తి రమణారెడ్డి,డింగరి సుప్రసన్న కుమార్,కుడికాల సురేష్,అజ్మత్ అలీ,మాడి శెట్టి వీరన్న, కేసరి మధుకర్ రావు,రాజిరెడ్డి,సంపత్ రెడ్డి,శ్రీనివాస్ పాల్గొన్నారు.



## తాండూర్ లెజెండ్ జన్మదిన వేడుకలు

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, అక్టోబర్ 6, మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లెజెండ్ పెద్దబాపు గా పిలవబడే సల్వాజి మహేందర్ రావు 73 వ జన్మదిన వేడుకలు సురభి ఫంక్షన్ హాల్ లో అభిమానులు,కార్యకర్తలు, గ్రామ ప్రజల, ప్రజా ప్రతినిధుల నడుమ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అన్నా అంటే నేనున్నానని న్యాయానికి భరోసా కల్పించే నాయకుడని మంచి పేరు ఉన్న నాయకులు 1976 నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అంచలంచెలుగా ఎదుగుతూ 12 సంవత్స రాలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కొనసాగారు. తన సతీమణి సల్వాజి ఉమారాణి సర్పంచ్ గా కొనసాగారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటు సామాన్య కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా నాయకు లుగా తయారు చేసిన ఘనత మహేందర్ రావు కె దక్కుతుందని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు. కార్యకర్తల అబిష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటూ తన దైన శైలిలో తాండూర్ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలో కావాల్సిన మౌలిక సదుపాయాలను బడ్జెట్ కు అనుకూలంగా అభివృద్ధి చేసే వారని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తన వారసుడు సల్వాజి గాంధీ ప్రస్తుతం హైకోర్టు అడ్వకేట్ గా కొనసాగుతున్నారు. తను కూడా రాజకీయ రంగ ప్రవేశం చేయాలని తాండూర్ గ్రామ ప్రజలు కార్యకర్తలు కోరుతున్నారు.




## అమల్లోకి ఆధార్ నయా రూల్.. ఇకపై ఆ ఐడీ అవసరం లేదంతే

భారతదేశంలో ఇటీవల కాలంలో ప్రతి చిన్న అవసరానికి ఆధార్ ఆధారంగా మారత్నుంది. బ్యాంకు ఖాతా కోసమైనా, వ్యక్తిగత ధ్రువీకరణ కోసమైనా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడానికి యూఐడీఏఐ జారీ చేసే ఆధార్ కార్డు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఈ నెల నుంచి ఆధార్కు సంబంధించిన కీలక నియమాన్ని యూఐడీఏఐ మార్పు చేసింది. భారతదేశంలో ఇటీవల కాలంలో ప్రతి చిన్న అవసరానికి ఆధార్ ఆధారంగా మారత్నుంది. బ్యాంకు ఖాతా కోసమైనా, వ్యక్తిగత ధ్రువీకరణ కోసమైనా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడానికి యూఐడీఏఐ జారీ చేసే ఆధార్ కార్డు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఈ నెల నుంచి ఆధార్కు సంబంధించిన కీలక నియమాన్ని యూఐడీఏఐ మార్పు చేసింది. అక్టోబర్ 1 నుంచి నిర్దిష్ట ఆర్థిక, పన్ను సంబంధిత ప్రక్రియల కోసం వ్యక్తిగత గుర్తింపు వినియోగానికి సంబంధించి ముఖ్యమైన మార్పులను యూఐడీఏఐ అమలు చేస్తుంది. ఇకపై వినియోగదారులు పాన్ కేటాయింపు లేదా ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ల కోసం ఆధార్ ఎన్రోల్మెంట్ ఐడీ ఇచ్చే సదుపాయాన్ని రద్దు చేసింది. ఈ తాజా చర్యలు ఆధార్ సిస్టమ్లో పారదర్శకతను మెరుగుపరచడానికి జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ నియమాల విషయంలో కేంద్రం తీసుకున్న కీలక చర్యలను తెలుసుకుందాం.